ప్రజాశక్తి
సోమవారం 13 మార్చి 2023 | 8 పేజీలు
ఎన్‌టిఆర్ | కృష్ణా





అడుగంటిన భూగర్భ జలాలు

- మొరాయిస్తున్న చేతిపంపులు
- కృష్ణా పరివాహక ప్రాంతాల్లో అడ్డగోలు ఇసుక తవ్వకాలతో సమస్య



ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

అడ్డగోలు ఇసుక తవ్వకాలతో కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటాయి. సమీప గ్రామాల్లో చేతిపంపులు (హ్యాండ్‌బోర్లు) మొరాయిస్తున్నాయి. నది పక్కనే ఉన్నా సమీప గ్రామాల్లోని ప్రజలు నీటి కోసం అవస్థలు పడాల్సి వస్తోంది. పెనమలూరు, తోట్లవల్లూరు, పమిడిముక్కల, ఘంటసాల, చల్లపల్లి, మోపిదేవి, అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు తదితర మండలాల గుండా కృష్ణానది ప్రవహిస్తోంది. అవనిగడ్డ మండలంలోని పులిగడ్డ వద్ద రెండు పాయలుగా చీలి నాగాయలంక, కోడూరు మండలాల్లో సముద్రంలో కలుస్తోంది. గత మూడేళ్ళుగా ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురవడంతో వర్షాకాలంలో సుదీర్ఘకాలంపాటు నదీ ప్రవహించింది. వేలాది టిఎంసిల నీరు సముద్రంలో కలిసింది. నదీ ప్రవాహ కాలం ఎక్కువ ఉండటంతో పరివాహక ప్రాంతాల్లో భూగర్భజల మట్టాలు పెరిగాయి. వర్షాకాలంలో నీటి మట్టాలు పెరిగినా వేసవి వచ్చే సరికి అడుగంటుతున్నాయి. ఘంటసాల మండలం శ్రీకాకుళం, పాపవినాశనం, అచ్చంపాలెం, తెలుగురావుపాలెం, చల్లపల్లి మండలంలోని నడకుదురు, నిమ్మగడ్డ, వెలువోలు, పొరిటిగడ్డ, నాదేళ్లవారిపాలెం, పొరిటిగడ్డ తదితర గ్రామాల్లోని పంపులు నీరు రాకుండా మొరాయిస్తున్నాయి.

ఇసుక, బుసక తవ్వకాలతోనే సమస్య

నదీ గర్భంలో నిల్వ ఉండే ఇసుక, బుసకలు నదిలోని పెలో ఛానల్స్ (భూగర్భ నదీ పాయలు) రీఛార్జికి దోహదకారిగా ఉంటాయి. ఇటీవల కాలంలో ఇళ్ళ నిర్మాణానికి ఇసుక, జగనన్న కాలనీలు, ప్రయివేటు లే అవుట్ల మెరక చేయడానికి, జాతీయ రహదారులు నిర్మాణాలకు నదీగర్భంలోని బుసకను రోజువారీ వందలాది టిప్పర్లలో పెద్ద మొత్తంలో తరలిస్తున్నారు. దీంతో రీచార్జి పెలో ఛానల్స్ లో రీచార్జి తగ్గిపోతోంది. ఈ క్రమంలోనే వ్యవసాయ అవసరాలకు ఉపయోగించే బోర్లు నీరు అడుగంటుతోంది. 30 అడుగులకన్నా అడుక్కి భూగర్భజల మట్టిపోవడంతో వ్యవసాయ . బోర్లకు పైన అమర్చి విద్యుత్ మోటర్లు, అయిల్ ఇంజన్లు నీటిని తోడలేక మొరాయిస్తున్నాయి. గత కొన్నేళ్ళుగా భూగర్భంలోని నీటిని తోడేందుకు బోర్ల లోపల నుంచి నీటిని వెలుపలకు ఎత్తిపోసే సబ్‌మెర్సిబుల్ మోటర్లను వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెలో ఛానల్స్ రీచార్జి తగ్గిపోవడం , సబ్‌మెర్సిబుల్ మోటర్ల వినియోగం పెరడంతో భూగర్భ జలం అడుగంటుతోంది. ఈ ఏడాది మార్చి మొదటి వారం నుంచే పలు గ్రామాల్లో చేతి పంపులు మొరాయించాయి.

తాగునీటికి సమస్య

కృష్ణానదీ పరివాహక ప్రాంత భూగర్భ జలంలో తీపి ఎక్కువగా ఉంటుంది. గ్రామాల్లోని ప్రజలు ఇళ్ళ వద్ద ఉన్న చేతి పంపుల్లోని నీటినే ఎక్కువగా తాగునీటి అవసరాలకు వినియోగిస్తారు. భూగర్భజలాలు అడుగంటంతో మినరల్ వాటర్ ప్లాంట్లలో నీటిని కొనుగోలు చేసి తాగునీటికి ఉపయోగించాల్సి వస్తోంది.

కిడ్నీ సమస్య పరిష్కారానికి

సిఎం స్పష్టమైన హామీనివ్వాలి

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న డివి కృష్ణ

ప్రజాశక్తి-తిరువూరు: ఈ నెల 18వ తేదీన తిరువూరు వస్తున్న సిఎం జగన్ కిడ్నీ సమస్య పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇవ్వాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి కృష్ణ కోరారు. సమస్యలపై సిఎంకు వినతిపత్రం ఇచ్చేందుకు కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న గిరిజనులకు అవకాశం కల్పించాలన్నారు. తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎ.కొండూరు పరిసర మండలాల్లో కిడ్నీ సమస్యతో 200 మంది వరకు చనిపోయారన్నారు. ఈ సమస్యతో వేల మంది గిరిజనులు, దళితులు, పేదలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రతినెలా వేలాది రూపాయలు అప్పులు చేసి, ఉన్న కొద్ది భూములు అమ్ముకుని జీవిస్తున్నారని చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించాలని సిపిఎం, వివిధ ప్రజాసంఘాలు గత ఐదేళ్లుగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నాయని తెలిపారు. కిడ్నీ క్రియాటిన్ ఉన్న వారికి నెలకు రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలని, తిరువూరు నియోజవర్గానికి శుద్ధి చేసిన కృష్ణా జలాలను ఇంటింటికి కుళాయిల ద్వారా అందించాలని, కిడ్నీ వ్యాధి బారిన పడి చనిపోయిన కుటుంబాలకు ఎకరం భూమి ఇవ్వాలని, ఉద్దానం తరహా కిడ్నీ హాస్పటల్ వెంటనే ప్రారంభించాలని, కిడ్నీ రోగులకు ఉచితంగా మందులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం తిరువూరు వచ్చే నాటికి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు కిడ్నీ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. టిడ్కో ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త పన్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నాగేంద్రప్రసాద్, మండల కార్యదర్శి సాంబార్ వెంకటేశ్వర్లు, పట్టణ నాయకులు చప్పిడి సురేష్, బలగాని వెంకటేశ్వరరావు, ఆకుల రవి, ఎం.ప్రభాకర్‌రావు, ఎస్.కుమారి పంతంగి తులసిరాణి, చెరుకు సత్యనారాయణ, షేక్ నాగుల్ మీరా, కూరపాటి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్‌పై క్రమశిక్షణా చర్యలు

జిల్లా కలెక్టర్‌కు చల్లపల్లి ఎంపిపి విజయరాధిక లేఖ

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి మండల ప్రజాపరిషత్ సీనియర్ అసిస్టెంట్‌పై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ మండల ఎంపీపీ కోట విజయరాధిక జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. జిల్లా కలెక్టర్‌తో పాటుగా పంచాయతీరాజ్ కమిషనర్, కృష్ణా జిల్లా పరిషత్ సిఇఒ, బందరు డిఎల్‌పిఒ, చల్లపల్లి ఎంపిడిఒలకు రిజిస్టర్ పోస్టులో లేఖను పంపారు. తనకు ఎలాంటి సమాచారం లేకుండానే రాజీవ్‌గాంధీ కాంప్లెక్స్ షాపుల నిర్వహకుల నుంచి డీడీలను తీసుకుని చల్లపల్లి మండల పరిషత్ ఖాతాలో జమ చేయడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. లేఖలోని అంశాలు ఇలా ఉన్నాయి. చల్లపల్లి మండల పరిషత్ యాజమాన్యంలోని రాజీవ్‌గాంధీ కాంప్లెక్స్ దుకాణాలకు బహిరంగ వేలం నిర్వహించడానికి 2022 డిసెంబర్‌లో ఏపీ హైకోర్టు ఉత్తర్వులు ఇవ్వడంతో నెలరోజుల్లో ఖాళీ చేయాలని షాపింగ్ కాంప్లెక్స్ నిర్వహకులకు ఎంపిడిఒ నోటీసులు ఇచ్చారని తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స్‌కు సంబంధించి ఎలాంటి అధికార ఒప్పందాలు లేకుండానే షాపుల్లో కొనసాగుతున్న నిర్వాహకులు అద్దెల కింద బ్యాంకు డీడీలను రిజిస్టర్ పోస్టు ద్వారా పంపారు. ఈ డీడీల విషయాన్ని తెలియజేయాలని 2023 మార్చి 1న ఆఫీసు ఆర్డర్ ద్వారా సీనియర్ అసిస్టెంట్‌ను కోరినట్లు ఎంపిపి పేర్కొన్నారు. నీకు చెప్పాల్సిన అవసరం లేదని సీనియర్ అసిస్టెంట్ నిర్లక్ష్యంగా, దురుసుగా, అవమానకరంగా సమాధానం చెప్పారని ఆమె వాపోయారు.

దుర్గమ్మ సన్నిధిలో ప్రముఖులు




దుర్గగుడిలో హైకోర్టు న్యాయమూర్తి దంపతులు

...వార్త 8లో

పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు

- నులిపురుగుల నివారణా దినోత్సవం విజయవంతానికి చర్యలు
- కృష్ణాజిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ జి.గీతాభాయి





ప్రజాశక్తి-కలెక్టరేట్(కష్ణా)

పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం పరిరక్షణకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా నిరంతరం పలు వైద్య, ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటుచేస్తోందని కృష్ణాజిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ జి.గీతాభాయి చెప్పారు. ఈనెల 14న జాతీయ నులి పురుగుల నివారణా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆమె మాటల్లోనే...

ప్రశ్న : జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం ప్రాధాన్యత ఏమిటి?

జవాబు : ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఈ నెల 14న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంగా రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తోంది. దీనిని పురస్కరించుకుని జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, అంగన్వాడీ పిల్లలు, అన్ని సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు ప్రతి ఒక్కరికి అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా ఇప్పించాలని నిర్ణయించాం.

ప్ర : జిల్లా స్థాయిలో ఎలాంటి కార్యాచరణ చేపట్టారు?

జ : ఈనెల తొమ్మిదో తేదీన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌భాష అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ పి.రంజిత్‌భాష ముఖ్యఅతిథిగా హాజరై తీసుకోవాల్సిన చర్యలు గురించి సవిరంగా వివరించారు. కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని వైద్య, విద్యాశాఖాధికారులను ఆదేశించారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి తాహేరా సుల్తానా, ఐసిడిఎస్ పిడి ఎస్.సువర్ణ, డిఆర్‌డిఎ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి ఫణిదూర్జటి తదితరులు పాల్గొన్నారు. వారంతా తమ శాఖల ద్వారా కృషిచేస్తామని తెలిపారు.

ప్ర: ఏ వయస్సు వారికి మందులు పంపిణీచేస్తారు?

జ : ఈనెల 14న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంగా రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తోంది. అదేరోజు జిల్లా వ్యాప్తంగా ఒక ఏడాది వయస్సు నుండి 19 ఏళ్ల మధ్య వయస్సు గల అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నులి పురుగుల నివారణకై ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా అందజేస్తారు. ఇందుకోసం ఇప్పటికే జిల్లాలో అన్ని పీహెచ్సీలకు మాత్రలు పంపిణీ చేశాం.

ప్ర : ఎంతమందికి మందులు పంపిణీచేయాలని నిర్ణయించారు?

జ : జిల్లా విద్యాశాఖాధికారుల ఆధ్వర్యంలో ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు మాత్రలు పంపిణీ జరగటానికి ఏర్పాట్లు జరిగాయి. జిల్లాలో 1-19 సంవత్సరాల మధ్య వయస్సు గల వారిని 4,31.823 మందిని గుర్తించాం. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, (మిగతా 6లో)

క్వారీ గుంతలో పడి బాలుడు మృతి



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కాచవరం ఆర్‌పిఆర్ క్వారీలో పడి గుంజా విజయ్(9) అనే బాలుడు ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్ళి ప్రమాద వశాత్తు గుంతలో పడిపోయాడు. ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చి వెళ్ళి చూడగా చెప్పులు తప్ప మనిషి కనపడకపోవడంతో గుంటలో పడి ఉండవచ్చని స్థానికుల సహాయంతో వెతకగా బాలుడు మృతదేహం బయటపడింది. బాలుడి తల్లిదండ్రులు అదే క్యారీలో పనిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో గుంజా విజయ్ 5వ తరగతి చదువుతున్నాడని, నేడు సెలవు దినం కావడంతో అటుగా వెళ్ళి ప్రమాదానికి గురుయ్యాడని స్థానికులు తెలిపారు. పోస్ట్‌మార్టం నిమిత్తం బాలుడు మృతదేహన్ని ప్రభు త్వాసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



ప్రజాశక్తి - గంపలగూడెం : రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన సంఘటన ఆదివారం జరిగింది .గంపలగూడెం మండలం తోట మూలకు చెందిన పోతురాజు రాము (43) ఉదయం తన బంధువుల ఇంటికని ఖమ్మం జిల్లా బనీగెళ్లపాడు వైపు టూ వీలర్‌పై వెళుతుండగా, ఎర్రిపాలెం సమీపంలో ఎదురుగా వస్తున్న బైకును ఢీకొనగా రాము తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఎదురుగా వస్తున్న యువకునికి కాలు విరిగినట్లు సమాచారం. రాముకి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : స్థానిక రాజీవ్‌నగర్‌లో గల మాస్టర్ మైండ్స్ హైస్కూల్లో 22వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డిప్యూటీ మేయర్ ఆవుతూ శైలజ రెడ్డి, స్థానిక 63వ డివిజన్ కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులకు విద్యతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరమన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో కష్టపడి చదివి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కోరారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విజేతలకు ముఖ్యఅతిథులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్స్ చైర్మన్ అనిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌ఎ విష్ణు తదితరులు

బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలి : ఎంఇఒ



ప్రజాశక్తి - గంపలగూడెం : బడి బయట పిల్లలను బడిలో చేర్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు గంపలగూడెం మండల విద్యాశాఖ అధికారి బి సోమశేఖర్ నాయక్ తెలిపారు. మండలంలో ఈ విద్యాసంవత్సర మొదటి దశలో 252 మంది డ్రాప్ అవుట్స్ ఉన్నట్లు తెలిపారు. అందులో 41 మందిని జూన్ జూలైలో చేర్పించినట్లు తెలిపారు. 211 మందిలో 10 మంది డబల్ ఎంట్రీ అని వివరించారు. కాగా, ముగ్గురు వయస్సు మీరిన పిల్లలని, ఇద్దరు సిస్టం డ్రాప్ అవుట్సుగా గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా 32 మంది స్కూల్ డ్రాప్స్ గా వివరించారు. మిగిలిన 32 మందిని సి ఆర్ పి లు, వెల్ఫేర్లతో, పేరెంట్స్ కమిటీ హెచ్‌ఎంలతోను అన్ని విధాల శ్రమించి బడిలో చేర్పించనున్నట్లు సోమశేఖర్ నాయక్ వివరించారు.

ముగిసిన అంకమ్మ జాతర మహోత్సవం



ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ఐదు రోజులపాటు జరిగే అంకమ్మ జాతర మహెూత్సవ కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఐదు రోజులపాటు అమ్మవారికి జలవిందుల అభిషేకం, కళ్యాణ మహెూత్సవ ఊరేగింపు కార్యక్రమం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు అంకమ్మ ఆలయ కమిటీ బందం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆదివారం గ్రామంలోని పెద్దమ్మ తల్లి, ముత్యాలమ్మ, నాభిశిలా అమ్మవారు, గంగమ్మ, అంకమ్మ అమ్మవారి లకు గ్రామ మహిళలు బోనాల సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి బోనాల కార్యక్రమానికి మహిళలు పోటెత్తారు. దేవాలయ ప్రాంగణంలో అమ్మవారికి గ్రామస్తులు మొక్కుబడులు చెల్లించుకున్నారు.

విలువలతో కూడిన విద్యనభ్యసించాలి



ప్రజాశక్తి-జగ్గయ్యపేట : విలువలతో కూడిన విద్యను అభ్య సించినప్పుడే సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాస రావు అన్నారు. శనివారం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ప్రిన్సిపాల్ సాజిత భాను అధ్యక్షతన నిర్వహించిన సిటీ సెంట్రల్ స్కూల్ వార్షికోత్సవంలో ఆయన ప్రధాన వక్త గా ప్రసంగించారు. విద్యతోపాటు వినయం, విధేయత ప్రధానమన్నారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని, పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పిల్లలు సద్వినియోగ పరుచుకునేలా చూడవలసిన బాధ్యత ప్రధానంగా తల్లిదండ్రులదేనని అన్నారు. తొలుత కార్యక్రమాన్ని షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా బాలబాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని అలరించాయి. జియాలజిస్ట్ రమణ, అల్ట్రాటెక్ ఇంజనీర్ బి ఫయాజుద్దీన్, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, బాలబాలికలు పాల్గొన్నారు.



జనసేన ఆవిర్భావ గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - గంపలగూడెం : ఈనెల 14 వ తేదీన బందరులో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి కార్యకర్తలంతా రావాలని గంపలగూడెం మండల ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి చింతలపాటి వెంకటకష్ణ కోరారు. ఆదివారం తోట మూలలో కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 14వ తేదీ 10 గంటలకు తోట మూలలో పతాకావిష్కరణ , ఆవిర్భావ సంబరాలు చేస్తామన్నారు. అనంతరం ర్యాలీగా బందర్ లో జరిగే మహెూత్సవానికి వెళ్ళున్నట్లు వివరించారు. మండలంలోని కార్యకర్తలు, అభిమానులు, విరివిగా పాల్గొనాలని వెంకటకష్ణ కోరారు

నూతన కార్యవర్గం ఏర్పాటు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శబరిమల అయ్యప్ప సేవా సమాజం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నూతన కార్యవర్గం అధ్యక్షునిగా సంకా స్వామి (విజయవాడ), ప్రధాన కార్యదర్శిగా మేకల వెంకయ్య (నెల్లూరు), కోశాధికారిగా అవ్వారు బుల్లబ్బాయి (విజయవాడ) నియమి తులయ్యారు. ఆదివారం చిట్టినగర్‌లోని కేఎల్‌రావునగర్‌లో గల బుల్లబ్బాయి నివాసంలో శబరిమల అయ్యప్ప సేవా సమాజం జాతీయ ప్రధాన కార్యదర్శి రాజన్ (ఈరోడ్) సమక్షంలో ఈ నియామకం జరిగింది. ఈ కార్యక్రమానికి సంకా వాసు అధ్యక్షులు వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని హాజరైన సభ్యులు అభినందించారు. రానున్న రోజుల్లో అన్నదాన కార్యక్రమాలు, హరిమాసనం శతాబ్ద ఉత్సవాల నిర్వహణ గురించి కార్యక్రమంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బాజల్ గురుస్వామి, శరత్ బాబు గురు స్వామి పాల్గొన్నారు.

వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - భవానీపురం : సీఎం జగనన్న ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలంతా మెచ్చుకుంటున్నారని పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు కొనియాడారు. ఆదివారం స్థానిక భవానిపురంలో గల ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, దుర్గ గుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, మాజీ చైర్మన్ పైలా సోమినాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాసరావు, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండి పుణ్యశీల, జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ గౌస్ మొహిద్దీన్, వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి బుజ్జి, కొనకళ్ళ విద్యాధరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే వంగవీటి మోహన రంగా జంక్షన్ వద్ద 44, 45 డివిజన్ల వైసిపి కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి, మైలవరపు మాధురి లావణ్య ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. **ప్రజాశక్తి-విజయవాడ :** స్థానిక 15వ డివిజన్ రామలింగేశ్వర్‌నగర్ పడవలరేవు సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ జెండావిష్కరణ చేసి, కేక్ కట్ చేశారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు, పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను అవినాష్ ఈ సందర్భంగా వివరించారు. అలాగే కృష్ణలంక 22వ డివిజన్ భ్రమరాంభపురం -మలేరియా హాస్పిటల్ ఏరియాలో ఉన్న వైఎస్‌ఆర్ విగ్రహానికి ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, స్థానిక కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి, ఇతర నాయకులు కేక్ కట్ చేసి, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అలాగే 20, 21 డివిజన్లతో పాటు, 23,24 తదితర డివిజన్లలో నిర్వహించిన కార్యక్రమంలోనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కంచికచర్ల :** పట్టణ వైసిపి అధ్యక్షుడు, గ్రామ ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్ లో గల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక గొట్టుముక్కల రోడ్డు లో వైసిపి జెండా ను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ ఆవిర్భావ కేక్ ను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ కటింగ్ చేశారు. మండలం లోని పరిటాల, కీసర, గ్రామాల్లో కూడా వేడుకలు నిర్వహించారు. **ప్రజాశక్తి-విజయవాడరూరల్ :** రామవరప్పాడు, ప్రసాదంపాడు నిడమానూరు, నున్న, గొల్లపూడి గ్రామాల్లో పార్టీ పతాకాలు ఎగురావేశారు. గొల్లపూడి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మ కోటేశ్వరరావు (కోట్లు), జడ్పీటీసీ సువర్ణరాజు, ఎంపీపీ ప్రస్సన్నకుమారి, ఎఎంసి చైర్మన్ సురేష్ , సర్పంచ్‌లు శీలం రంగారావు, శ్రీదేవి, సరళ, పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు:** మండల కేంద్రంలో సర్పంచ్ పద్మ కుమారి, గ్రామ అభివద్ధి కమిటీ చైర్మన్ రవికుమార్, మండల పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, జెడ్పీటీసీ నాగమణి ల ఆధ్వర్యంలో, ముండ్లపాడు లో మాజీ ఎంపీపీ గుడపాటి. శ్రీనివాస్, అనిగండలపాడు లో సొసైటీ అధ్యక్షుడు కోటేశ్వరరావు, సర్పంచ్ జ్యోతి బ్రహ్మంల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. **ప్రజాశక్తి -నందిగామ :** పార్టీ పతాకాన్ని నందిగామ డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ చేశారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, వైస్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజున్నిసా, పట్టణ కౌన్సిలర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం వైఎస్‌ఆర్‌సిపి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఇబ్రహీంపట్నం ఎంపిపి పాలడుగు జ్యోత్న్స హజరయ్యారు. ఇబ్రహీంపట్నం శక్తినగర్‌లో వైఎస్‌ఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇబ్రహీంపట్నం ఎంపిపి పాలడుగు జ్యోత్న్స, కొండపల్లి మున్సిపాలిటీ పిఎసిఎస్ చైర్మన్ శివారెడ్డి 14వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ వైఎస్‌ఆర్‌సిపి నాయకులు అంకమోహన్‌రావు బీసి కార్పోరేషన్ డైరెక్టర్ దేవ కుమారి ఇబ్రహీంపట్నం మండల వైఎస్‌ఆర్‌సిపి కన్వీనర్ బొంత సాంబశివరావు పాల్గొన్నారు. అలాగే కొండపల్లి వైసిపి కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించి కేక్‌కట్ చేశారు.



వన్‌టౌన్‌లో...



విజయవాడ 15వ డివిజన్‌లో...

20న మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా : సిఐటియు

ప్రజాశక్తి-గన్నవరం : మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా నాయకులు పిల్లి మహేష్ డిమాండ్ చేశారు. ఆదివారం గన్నవరం లోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ మండల స్థాయి సమావేశం కుమారి అధ్యక్షతన జరిగింది. ముందుగా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గండికోట సమ్మక్క మాట్లాడుతూ ఎన్నో కష్టాలను, నష్టాలను తట్టుకొని పిల్లలకు ఎంతో రుచిగా ఆహారం పెడుతున్న వంట కార్మికుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు.కనీస వేతనాలు ఇవ్వాలని, ప్రతి నెల 5 వ తేది లోపు వేతనాలు చెల్లించాలని, 12 నెలలకు వేతనాలు ఇవ్వాలని, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని, వంటచేసేటప్పుడు అగ్నిప్రమాదానికి గురైనటువంటి వారికి నష్టపరిహారం చెల్లించాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చెయ్యాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని, మౌలిక సదుపాయాలు కల్పించాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్ 1 ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఈనెల 20వ తేదీన విజయవాడలోని అలంకార్ సెంటర్ వద్ద ధర్నా చౌక్లో జరిగే రాష్ట్ర ధర్నాలో మధ్యాహ్న భోజన పథక కార్మికులు పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు పిల్లి మహేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 45 వేల 54 ప్రభుత్వ పాఠశాలలో 38:44 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారు. ఈ పథకంలో 88 వేల మంది వంట కార్మికులు పనిచేస్తున్నారని,గత 20 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందన్నారు. సామాజిక భద్రత పెన్షన్లు లేవనీ,పనిలో అగ్ని ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు వున్నా ఎలాంటి వైద్య బీమా సౌకర్యం లేదన్నారు. ప్రైమరీ విద్యార్థులకు రూ.5.88 పైసలు, అప్పర్ ప్రైమరీ/హైస్కూల్ విద్యార్థులకు రూ.8.57 పైసలతో నాణ్యమైనటువంటి పౌష్టికరమైన భోజనం పెట్టడం ఎలా అనేది ప్రభుత్వం ఆలోచించాలని అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు రూత్ కుమారి, పాండురంగమ్మ, సుందరి, సుజాత, మారేశ్వరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహేష్

మత్స్యకారులకు భీమా సొమ్ము అందించాలని డిమాండ్

ప్రజాశక్తి నాగాయలంక : చేపల వేట చేస్తూ ప్రమాదవశాత్తూ సముద్రంలో పడి మృతిచెందిన మత్స్యకారుల కుటుంబాలకు వైఎస్సార్ భీమా సొమ్మును తక్షణం అందించాలని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన నాగాయలంకలో మత్స్య భవనం వద్ద విలేఖర్లతో మాట్లాడుతూ వైఎస్సార్ భీమా పథకం ద్వారా మత్స్యకారుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 లక్షలు వైఎస్సార్ భీమా పథకం కింద చెల్లించాల్సి ఉండగా రూ 5 లక్షలు మాత్రమే చెల్లిస్తుందన్నారు. ఏళ్లు గడుస్తున్నా భీమా సొమ్ము చనిపోయిన వారి కుటుంబాలకు అందక పలు ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సుమారు 216 మంది మత్స్యకార కుటుంబాలకు భీమా సొమ్ము అందాల్సి ఉందన్నారు. తక్షణం పూర్తి భీమా పరిహారం అందించేలాగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని లకనం డిమాండ్ చేశారు

కొండలమ్మను దర్శించుకున్న భక్తులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారిని ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు. కష్ణా ఎన్టీఆర్ జిల్లాల నుంచి వేలమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి వారి మొక్కుబడులను తీర్చుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా దర్శనం చేసుకునేందుకు ఆలయ అధికారులు, ధర్మకర్తల మండల ఛైర్మన్ ఎస్వివి కష్ణమూర్తి తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

'పది' విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

ప్రజాశక్తి - మొవ్వ : ఏప్రిల్ మూడవ తారీకు నుండి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులకు ప్రత్యేక పునఃశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నారు .ఈ క్రమంలో ఆదివారం ఇంగ్లీష్ సబ్జెక్టులో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ప్రత్యేక తరగతులను నిర్వహించారు. కూచిపూడి లోని శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ హై స్కూల్లో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పామర్తి శ్రీనివాసరావు 35 మంది పిల్లలకు ఈ తరగతులు నిర్వహించారు. మొవ్వ హైస్కూల్లో 171 మంది, పెడసనగలులో 32 మంది, భట్లపెనుమర్రు లో 45 మంది, చినముత్తేవిలో 22 మంది, కోసూరులో 25 మంది, నిడుమోలులో 51 మంది, పెదముత్తేవిలో 16 మంది హాజరవ్వగా ఇంగ్లీష్ పాఠాలను ఉపాధ్యాయులు చదివించారు.



దిరిశం సరోజినికి నివాళులు

ప్రజాశక్తి-చల్లపల్లి : మాజీ సమితి అధ్యక్షుడు దిరిశం ప్రభాకరరావు భార్య, ఐ.ఆర్.యస్ అధికారి దిరిశం సుధాకర్‌రావు తల్లి దిరిశం సరోజిని వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి శాసనసభ్యులు కొలుసు పార్థసారథి ఆదివారం నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు దిరిశం సుధాకర్‌రావు, తిరువూరు మాజి శాసనసభ్యులు దిరిశం పద్మజ్యోతిలను పరామర్శించారు. తన తండ్రీ కెపి రెడ్డియ్య నాటి నుండి దిరిశం కుటుంబానికి అనుబంధం ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు నగర పంచాయితీ ఛైర్మెన్ వల్లభనేని సత్యనారాయణ (నాని), రాజులపాటి రామచంద్రరావు, ఉపాధ్యాయ సంఘ నాయకుడు కె.పి.రవికాంత్, దళిత ఐక్య వేదిక వ్యవస్థాపకులు పినమాల నాగ కుమార్ పాల్గొన్నారు.



జనసేన ఆవిర్భావ సభకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నంలో ఈనెల 14వ తేదీన జరిగే జనసేన పార్టీ పదవ ఆవిర్భావ సభకు జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని, ఏర్పాట్లు పూర్తవుతున్నాయని బండి రామకష్ణ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని ముఖ్యంగా మహిళల కొరకు ప్రత్యేక గ్యాలరీ, వేసవిని దష్టిలో ఉంచుకొని మజ్జిగ, మంచినీరు, శీతల పానీయాలు పంపిణీతో పాటు ఏర్పాటు చేసి ప్రతి కౌంటర్ వద్ద పదివేల మందికి ఆహార పంపిణీ జరిగేలా వాలంటరీస్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. 36 ఎకరాల సువిశాలమైన ప్రాంగణంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో వేదిక ఉంటుందని, అలాగే వాహనాల పార్కింగ్ కొరకు మరో 60 ఎకరాల స్థలాన్ని సేకరించి వాహనదారులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనం నందు ఆదివారం ఈడుపుగంటి ఆంజనేయ వరప్రసాద్ జయంతి సందర్భంగా 60 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం, భోజన ప్లేట్ల పంపిణీ నిర్వహించినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





కృత్రిమ అవయవాల అమరికకు ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : స్థానిక బందావనపుర కళ్యాణ మండపంలో జిల్లా చాంబర్ అఫ్ కామర్స్ అండ్ ఇండ్రస్టీస్ మచిలీపట్నం బృందా వనపుర కమిషన్ అండ్ హెూల్సేల్ మర్చంట్స్, చేతన ఫౌండేషన్, ఖమ్మం రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం వికలాంగులకు కృత్రిమ అవయవాల అమరిక కొరకు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ప్రమాదం, మధుమేహ వ్యాధితో అవయవాలు కోల్పోయిన దివ్యాంగులకు కత్రిమ అవయవాల కొలతలు, అవసరమైన కళ్ళపాదాలు సైజులు సేకరించారు. 120 మంది దివ్యాంగులకు జైపూర్ టెక్నాలజీ తయారు చేయబడిన కత్రిమ అవయవాలు, పోలియో వ్యాధిగ్రస్తులకు కాలిపర్స్ వీల్ చైర్లు త్వరలో పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమానికి వసుమతి రంగారావు, దొడ్డపనేని సాంబశివరావు సహాయ సహకారాలు అందించారు. మచిలీపట్నం పరిసర గ్రామాల నుండి సుమారు 120 మంది వికలాంగులు శిబిరానికి హాజరై వారికి కావాల్సిన అవయవాల కోసం కొలతలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దుల గిరీష్ కుమార్, పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు, పసుమర్తి రాంబాబు, పల్లపోతు రంగా, అన్నం ఉపేంద్ర, మాటూరి పూర్ణ,ఉడత్తు శ్రీనివాసరావు, ఎండూరి సురేష్, చెక్క అనిల్, సాదు మాలాద్రి, యక్కల చంద్రశేఖర్, ప్రసాద్, పొట్ట నారాయణ, ఏడుకొండలు పాల్గొన్నారు.



పర్యాటకులకు మెరైన్ పోలీసుల జాగ్రత్తలు

ప్రజాశక్తి-కోడూరు : సుదూర ప్రాంతల నుంచి హంసలదివి బీచ్ వద్దకు ఆదివారం భక్తులు, విహారయాత్రలు పెద్ద సంఖ్యలో ప్రత్యేక వాహనాలలో వచ్చి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు. పాలకాయతిప్ప కరకట్ట వద్ద గల బీచ్ ఎంట్రన్స్ గేటు దగ్గర మెరైన్ పోలీసులు, కోడూరు పోలీసులు, అటవీశాఖ అధికారులు బందోబస్తు ఏర్పాటు చేసి అనుమానం కలిగిన ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి బీచ్ వద్దకు అనుమతి ఇచ్చారు. భక్తులు, పర్యాటకులు సముద్రంలో స్నానాలు ఆచరించేటప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మెరైన్ పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యల లో భాగంగా మైక్ లతో అనౌన్స్ చేస్తూ వారికి అవగాహన కల్పించారు. మెరైన్ పోలీసులు తీరం వెంట గస్తీ నిర్వహించి బీచ్ వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించారు.

బూసిమ్మ పేరంటాళ్ల తిరునాళ్లు

ప్రజాశక్తి-ఉయ్యూరు : బూసిమ్మ పేరంటాళ్ల తిరునాళ్లను పురస్కరించుకుని గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపా ర వేత్త పల్లపోతు భగవాన్ దాస్, ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం 2వేల మందికి పైగా అన్నసమారాధన చేశారు. పదకొండు రోజులుగా జరుగుతున్న అమ్మవారి తిరునాళ్ళకు జిల్లాలో పలు ప్రాంతాలు, తెలంగాణా రాష్ట్రంలో స్థిరపడిన పలువురు ప్రముఖులు తరలివచ్చి అమ్మవారిని దర్శించి మొక్కులు తీర్చుకుంటున్నారు. అమ్మవారి తిరునాళ్ళ సందర్భంగా భక్తులకు సేవచేయడం మహాభాగ్యంగా భావిస్తున్నా నని, అమ్మవారి చల్లని కరుణా కటాక్షలతో ప్రజలదరూ పాడిపంటలు, సుఖ సంతోషా ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నట్టు భగవాన్ దాస్ పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ పల్లపోతు శ్రీనివాసరావు తదితరులు పాల్గొని సేవలందించారు.



షటిల్ కోర్టును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, మేయర్

ఇండోర్ షటిల్ కోర్టు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 37వ డివిజన్ గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో రూ. 75 లక్షలతో అభివద్ధి పరచి, అధునాతన పరికరాలతో తీర్చిదిద్దిన షటిల్ కోర్టును మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు. అనంతరం వెలంపల్లి మాట్లాడుతూ పశ్చిమ ప్రజలు క్రీడలలో రాణించాలని క్రీడా స్థలాలను అభివద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ మండేపూడి చటర్జీ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ళ విద్యాధరరావు, స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు బుద్దా వెంకన్న తదితరులు

గుండెపోటు

డ్రామాకు సిబిఐ తెర : టిడిపి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వివేకా గుండెపోటు డ్రామాకు తెర పడిందని, వివేకానందరెడ్డిని అవినాష్‌రెడ్డి హత్య చేయించాడని కేసులో నిందితులు సీబీఐకి చెప్పారని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న విమర్శించారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బుద్ధా వెంకన్న మాట్లాడుతూ ఈ హత్యలో జగన్‌కు కూడా పాత్ర ఉందని ఆరోపించారు. వివేకా హత్యలో విజయసాయి రెడ్డిని కూడా సిబిఐ ప్రశ్నించాలని, వివేకా గుండెపోటుతో చనిపోయాడని ఎవరు చెప్తే విజయసాయి రెడ్డి చెప్పారో విచారణ చేయాలని అన్నారు. వివేకా రెండో పెళ్లి వివాదంతోనే హత్య జరిగిందని మాట్లాడడం సిగ్గు చేటన్నారు. వివేకానందరెడ్డిని సొంత బంధువులే పైశాచికంగా హత్య చేసి టిడిపిపై నింద వేశారని విమర్శించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు సాదరబోయిన ఏడుకొండలు, కామా దేవరాజు, ఉమ్మడి వెంకటేశ్వరరావు, గణపా రాము, పత్తి నాగేశ్వరరావు, ఈగల సాంబ, పేరం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల గ్రామానికి చెందిన పలువురు వైసిపిలోకి చేరారు. స్థానిక పెట్రోల్ బంక్ సెంటర్ కు చెందిన ట్రాన్స్పోర్ట్ అధినేత అనుమోలు వాసు, గొట్టుముక్కల రోడ్డు కు చెందిన ఆకుల శ్రీహరితో పాటు సుమారు 20 మంది ఆదివారం వైసిపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పార్టీలోకి చేరారు. ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ వారి మెడలో పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు వేమా సురేష్ బాబు, సొసైటీ అధ్యక్షుడు కాలవ పెదబాబు, సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఉచిత కన్సల్టేషన్ సర్వీస్ కార్డ్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్ : హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అందని ద్రాక్ష లాగా తయారైన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలను పేదవారికి కూడా అందుబాటులో తెచ్చే విధంగా ప్రత్యేక గుర్తింపు కార్డును ఆవిష్కరించారు. ఆదివారం చల్లపల్లి బంగ్లా వద్ద ఐఎంఏ హాల్ నందు హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫ్రీ కన్సల్టేషన్ సర్వీస్ కార్డును ముఖ్యఅతిథి పాల్గొన్న ప్రముఖ సెక్స్ సైన్స్ డాక్టర్ సమరం అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరివిల్లు ఫౌండేషన్ నిరుపేదలకు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. హరివిల్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు కార్యదర్శి, ఎం. వి.శరత్ కుమార్ మాట్లాడుతూ నేడు వైద్యం ఖరీదైనదిగా మారిపోయిందని ఆ క్రమంలో నిరుపేదలకు వైద్య సహాయం అందించాలని ఉద్దేశం చొప్పున హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్రీ కన్సల్టేషన్ సర్వీస్ కార్డ్ ని ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్డు వల్ల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నిరుపేదలకు ఉచిత కన్సల్టేషన్ ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా వైద్య పరీక్షల్లో 40 శాతం రాయితీ ఉంటుందని అన్నారు. వివరాలకు చిట్టినగర్ లోని తులసి హాస్పిటల్ నందు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐఎంఏ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రసిక్ సంఘ్వీ, ప్రముఖ గుండె వైద్య నిపుణులు పూర్ణచంద్ చిన్నారి హాస్పటల్ డాక్టర్ దుర్గాప్రసాద్, ఇఎన్ టి స్పెషలిస్ట్ వై జగన్మోహన్ రావు, హరివిల్లు ఫౌండేషన్ అధ్యక్షులు ఎన్ శశికాంత్, ఉపాధ్యక్షులు షేక్ రఫీ పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికుల నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - గంపలగూడెం : భవన నిర్మాణ కార్మికులంతా తమ హక్కుల సాధనకై ఏకం కావాలని ఎన్టీఆర్ జిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి ఏ. వెంకటేశ్వరరావు కోరారు. ఆదివారం నాడు గంపలగూడెంలో గల రామాలయ సమీపంలో గంపలగూడెం మండల భవన నిర్మాణ కార్మికులతో సమావేశమైయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు రావలసిన హక్కుల కోసం వాటిని సాధించుకునేందుకు కార్మికులు శక్తివంచన లేకుండా పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మండల కార్మిక వర్గ నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా ఎడ్ల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఎం హనుమంతరావు, ప్రధాన కార్యదర్శిగా నాగరపు కష్ణ, కోశాధికారిగా పి వెంకటేశ్వర్లు, మరో ఎనిమిది మందితో కార్యవర్గం ఏకగ్రీవమైనది. కార్యక్రమంలో గంపలగూడెం మండల వ్యాప్తంగా ఉన్న కార్మికులు పాల్గొన్నారు.






రోడ్డు విస్తరణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ నగర పంచాయత్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం ఆదివారం పట్టణ అభివద్ధిలో భాగముగా రోడ్ల విస్తరణ పనులను పరిశీలించారు. మెయిన్ రోడ్డు నందు గల గాంధీ బొమ్మ సెంటర్ నుండి చందర్లపాడు రోడ్డు వరకు, గాంధీ సెంటర్ నుండి రామన్నపేట రోడ్డు వరకు జీయస్పి వేసి వేట్ మిక్స్ రోలింగ్ పనులను, చందర్లపాడు రోడ్డు లో జరుగుచున్న ఎర్త్ వర్క్ పనులను పరిశీలించారు. వార్డులో జరుగుచున్న అభివద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమములో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఝాన్సీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్స్ మహిళా చైర్‌పర్సన్‌గా సుధారాణి ఎన్నిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఉమ్మడి జిల్లాల ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (ఏపీపీఎస్ఎ) మహిళా చైర్ పర్సన్ గా జగ్గయ్యపేట విజ్ఞాన్ విద్యా సంస్థల అధినేత్రి తన్నీరు సుధారాణిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూజివీడు పట్టణం త్రివిధ స్కూల్ లో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఉమ్మడి జిల్లా, జిల్లాల వారిగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లాల మహిళా చైర్ పర్సన్ గా ఎన్నికైన జగ్గయ్యపేట విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత్రి తన్నీరు సుధారాణి కి ఎన్నికల అధికారి, త్రిసభ్య కమిటీ చైర్మన్ ఎన్ శ్రీనివాసరావు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళ చైర్ పర్సన్ గా ఎన్నికైన తన్నీరు సుధారాణి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యల్ని ప్రభుత్వం దష్టికి తీసుకొని వెళ్లి వాటి పరిష్కారం కోసం కషి చేస్తానన్నారు. ఉమ్మడి జిల్లాల చైర్మన్ గొల్లపూడి మోహనరావు, సెక్రటరీ కుమార్, గౌరవ సలహాదారు ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షులు భార్గవరాజు పాల్గొన్నారు.



ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మండలంలోని గోళ్ళమూడి గ్రామ సచివాలయంలో ఆదివారం గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షుడు గాడిపర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకుడు బత్తిన రవి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. విజయవాడ ఐకాన్ కేర కంటి హాస్పిటల్ వైద్యులు నవ్య , రవిరాజ్, గురవయ్య లు 184 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వీరిలో 23 మందికి కంటి శుక్లాలు శాస్త్ర చికిత్స అవసరమని నిర్ధారించారు. ఆసుపత్రి ప్రతినిధులు రవి గోపి రాజేశ్వరులు, కంటి పరీక్షలు చేయించుకుని అవసరమైన వారికి మందులు చుక్కల మందులు పంపిణీ చేశారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-వత్సవాయి : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ధర్నాన్ని జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి బి రాము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు అవుతుందని, నేటికీ రైతుల, కార్మిక, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. పెట్రోల్, డీజిల్, నిత్యవసర వస్తువులు, ధరలు రోజుకు రోజుకు పెరుగుతున్నాయని ఆగ్రహవ్యక్తం చేశారు.

వీధి కుక్కల స్వైర విహారం.. జనం బెంబేలు

ప్రజాశక్తి-గన్నవరం : నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను హడలెత్తిస్తున్నాయి. 1,3,4,5,6,9,15,16 వార్డుల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉండటంతో స్థానిక ప్రజానీకం భయభ్రాంతులకు గురౌతున్నారు. రాత్రిళ్ల ఒంటరిగా, వాహనాలపై వెళ్లే వారిపై విరుచుకు పడుతున్నాయి. కొత్తవారి మాట అలా ఉంచితే కాలనీ వారు వచ్చినా తరుముతూ కరుస్తున్నాయి. ఇక కొత్తవారి పరిస్థితి చెప్పనవసరం లేదు. ఒక్కసారి గుంపుగా చేరి కాటు వేస్తుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కొందరు యజమానులు రాత్రివేళల్లో పెంపుడు కుక్కలను వీధుల్లో వదిలేయడంతో అవి కనబడిన ప్రతి ఒక్కరిపై దాడికి దిగుతున్నాయి. బుద్ధవరం రోడ్డు, దావాజీగూడెం రోడ్డు, కొత్తపేట, దళితవాడ, గౌడ పేట, చెంచుల కాలనీ ఏరియాలో వాహనదారులపై దాడిచేసి కరుస్తున్నాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో కుక్కలు కరవడంతో పిల్లలు, పెద్దలు చికిత్స పొందుతున్నారు. దావాజీగూడెం, ముస్తాబాద, అల్లాపురం, కేసరపల్లి, తెంపల్లి, సూరంపల్లి గ్రామాల్లో ఏ వీధిలో చూసినా కుక్కలే కనిపిస్తున్నాయి. వాటిని అదుపు చేయడానికి అధికారులు ముందుకు రావడం లేదు. జనం మీద దాడులు చేస్తున్నాయి. కుక్కకాటుకు ప్రభుత్వాసుపత్రుల్లో పూర్తిస్థాయిలో మందు అందుబాటులోకి లేకపోవడంతో ప్రజలు ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సివస్తోంది. వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు. విచిత్రం ఏమంటే కోతులను పట్టిస్తున్న అధికారులు కుక్కలను వదిలేయడం గమనార్హం. అధికారులు తక్షణమే కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కుక్కలను చంపేందుకు తమకు ఎలాంటి అధికారం లేదని పంచాయతీ కార్యదర్శులు చెబుతున్నారు. అయితే వాటిని పట్టించి దూరంగా అటవీ ప్రాంతాల్లో వదిలితే చాలావరకు కుక్కల బెడద నియంత్రణ చేయొచ్చునని స్థానికులు పేర్కొంటున్నారు. ఆడకుక్కలకు ఆపరేషన్ చేసి వదిలేసినా కొంతవరకు బెటర్ అవుతుందని అంటున్నారు. ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు.



వైసిపి 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

వైసిపి 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆదివారం జరిగాయి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ ఆవిర్భావం సందర్భంగా కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గన్నవరం : గన్నవరం దళితపేటలో వైసిపి మహిళా విభాగం జిల్లా నాయకులు ఆరుణ ఏర్పాటు చేసిన. కార్యక్రమంలో గన్నవరం జెడ్పీటీసీ సభ్యురాలు ఎ.ఎలిజ బెత్‌రాణి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి తిరిగి అధికారంలోకి రావటం ఖాయమన్నారు. గ్రామ నాయకులు కనిగంటి విజయ లక్ష్మి, మద్దాల ప్రమీలారాణి,పరిసే మేరి, జాన్నలగడ్డ దీపిక, కార్యకర్తలు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** వైసిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి రమేష్ బాబు తో కలసి రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపిపి తుంగల సుమతీదేవి, వైసిపి అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మహిళా కన్వీనర్ బీసాబత్తిన విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, కెడిసిసి మాజీ డైరెక్టర్ ముదినేని చంద్రరావు, పట్టణ పార్టీ కన్వీనర్ అన్నపురెడ్డి రామదాసు, మాజీ సర్పంచ్ నలుకుర్తి పృథ్వీరాజు, గార్లపాటి గోపి, తుంగల అంకారావు, వైసిపి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** పమిడిముక్కల మండలంలోని వీరంకులాకు వద్ద వైఎస్‌ఆర్ విగ్రహానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగు వెంకటరమణకుమారి, ఎంపిపి కాసాని వేద సుప్రజ, నాయకులు శౌంఠి వెంకటేశ్వరరావు, మన్నె కిషోర్, గొరికిపూడి బుజ్జి, ఆగిన పద్రుకు ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అక్కినేని సతీష్, మాజీ సర్పంచ్ సుబాష్‌చంద్రబోస్, అజీజ్, పాతూరు చంద్రపాల్, పెనుమత్స రమేష్ బండ్లపల్లి శ్యామ్, యేనుగ మస్తానరావు, వైసిపి మండల అధ్యక్షులు యలమంచిలి గణేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, హనుమంతపురం సర్పంచ్ కలపాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** మండల కేంద్రమైన పెదపారుపూడిలోని వైసిపి కార్యాలయం వద్ద పిఎసిఎస్ అధ్యక్షుడు తుమ్మల కోటేశ్వరరావు జెండాను ఎగురవేశారు. వానపాముల సర్పంచ్ పాతూరి రమేష్, సర్పంచులు నాగదేసి సుబ్రహ్మణ్యం, పత్తిపాటి హర్షవర్ధన్, రావు జూపల్లి వెంకటరావు, వెంట్రప్రగడ ఎంపీటీసీ-1 జాజుల శ్రీనివాసరావు, బొల్లవరపు మరియమ్మ, మెండా ధనలక్ష్మి, కర్రి మరియమ్మ, బొల్లవరపు శరాబంది, కర్రె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** స్థానిక ప్రధాన సెంటర్‌లో చల్లపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి కళ్యాణి, వైసిపి రాష్ట్ర నాయకులు రాజులపాటి శివప్రసాద్, ప్రముఖ న్యాయవాది, పార్టీ సీనియర్ నాయకులు మోపిదేవి ద్వారకానాథ్, సీనియర్ నాయకులు ఇంకొల్లు శేషగిరి, సచివాలయం మండల కన్వీనర్ ఎడ్ల జగదీష్, యువ సీనియర్ నాయకులు వెనిగళ్ళ తారక జగదీష్, తుమ్మల వెంకటేశ్వరరావు, మల్లంపాటి సీతారామయ్య, పరుచూరి వెంకటేశ్వరరావు(వెంకన్న బాబు), పైడిపాముల వెంకటేశ్వరరావు, నల్లమోతు వీరయ్య చౌదరి, గొర్రెపత్తి రమేష్, కొల్లూరు ముద్దుకృష్ణ, మెరుగు రమేష్, లంక రాజబాబు(రాజు), సికింద‌ర్, ఆకుల శ్రీను, రాజులపాటి బద్రి, నజీర్, నూకల వెంకటేశ్వరరావు కోట సతీష్, అల్లంశెట్టి వెంకటాచలం(చలం), కోట అంజిబాబు, జంపాన కోటేశ్వరరావు, వరిగంజి అర్జున్ రావు, అరజా శివశంకర్, గోవాడ మోహన్రావు, నర్రా కృష్ణ, మాణిక్యాలరావు పాల్గొన్నారు. **మొవ్వ :** మొవ్వ మండలం కూచిపూడి సెంటర్లో వేడుకలను నిర్వహించారు. ఎంపీపీ కొండేటి ఇందిర, నాయకులు ఈడే నాగేశ్వరరావు, కొండవీటి అమర బాలేశ్వరావు, కావూరి భానుమూర్తి, చెరుకు వెంకటేశ్వరరావు, కాటూరి శ్రీకాంత్, వడ్ల విష్ణువర్ధన్ రావు, గ్రామ కమిటీ కన్వీనర్ లంకపల్లి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


గన్నవరంలో


అవనిగడ్డలో


పమిడిముక్కలలో

కాలనీలో రహదారులు నిర్మించండి : సిఐటియు

ప్రజాశక్తి-చల్లపల్లి

జగనన్న కాలనీల్లోని లేఔట్లలో రహదారులు ఏర్పాటుచేయాలని సిఐటియు చల్లపల్లి మండల కార్యదర్శి మహమ్మద్ కరిముల్లా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కొత్త మాజేరులోని జగనన్న కాలనీలో మౌలిక వసతులు లేకపోవటంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. లేఔట్లను త్వరగా పూర్తి చేసేందుకు గ్రామ సర్పంచ్ కల్లేపల్లి లక్ష్మీ నాంచారమ్మ చేస్తున్న కృషి బాగానే ఉందన్నారు. లేఔట్‌లోని రహదారుల్లో ఇసుక వేయటం వల్ల భవన నిర్మాణ మెటీరియల్ సరఫరా చేసే వాహనాలు ఇసుకలో కూరుకుపోవడంతో అదనపు వ్యయం చెల్లించాల్సి వస్తోందన్నారు. గృహాలను తడిపేందుకు విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో దూర ప్రాంతం నుండి చమురు యంత్రాల ద్వారా నీరు సరఫరా చేస్తున్నారన్నారు.


లబ్ధిదారుడితో మాట్లాడుతున్న కరీముల్లా

కార్యకర్తలు తరలిరావాలి : జనసేన

ప్రజాశక్తి-చల్లపల్లి

ఈ నెల 14న మచిలీపట్నంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ విజయవంతం చేయాలని అవనిగడ్డ నియోజకవర్గ సమన్వయకర్తలు చేగోండి సూర్యప్రకాష్, పోలాసపల్లి సరోజ, రాయపూడి వేణుగోపాల్ కోరారు. శనివారం సాయంత్రం లక్ష్మీపురంలో చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి మండల సన్నాహక సమావేశం జరిగింది. క్రియాశీలక సభ్యులు, పార్టీ నాయకులు బాధ్యత వహించి జనసైనికులు వేలాదిగా మచిలీపట్టణం తరలివెళ్లేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి బాసు నాంచారయ్య నాయుడు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్, నెరుసు కృష్ణాంజనేయులు, బాదర్ల లోలాక్షుడు, ఎం.విజయకుమారి, మండలాల అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, గుడివాక శేషుబాబు, పూషధపు రత్నగోపాల్, మర్రె గంగయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుపై ర్యాలీ

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఉయ్యూరు ఒకటో వార్డు ఎగిన్నిపాడులో ఎపి కమ్యూనిటీ నేచురల్ ఫామింగ్ ఆధ్వర్యంలో సేంద్రియ విధానం, 32 రకాల నవధాన్యాల సాగుపై అవగాహన ర్యాలీని ఆదివారం నిర్వహించారు. స్థానిక రైతులు, విద్యార్థులు, ఎపి కమ్యూనిటీ నాచురల్ ఫామింగ్ డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ పార్థసారథి, మండల కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ పి.నిర్మల, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ పి.సుగుణ, పద్మజ తదితరులు పాల్గొన్నారు.



నాగసాయికి కృత్రిమ కాలు అందజేత

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్(గన్నవరం)

విజయవాడలోని స్వాతంత్ర సమరయోధుల భవనంలో సుదక్షణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీరవల్లి గ్రామానికి చెందిన జి.నాగసాయికి కృత్రిమ కాలును అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షురాలు చిగురుపాటి విమల మాట్లాడుతూ వీరవల్లి గ్రామానికి చెందిన నాగసాయికు అనారోగ్యం కుడికాలను తొలగించారు. ఉపాధ్యాయుడు బొల్లెద్దు భాగ్యరాజు దృష్టికి ఈ విషయాన్ని నాగసాయి తెలిపారు. కృత్రిమ కాలును అందిస్తామని, చదువును కొనసాగించేలా కూడా సాయంగా ఉంటామని సుదర్శన్ ఫౌండేషన్ చైర్మన్ చిగురుపాటి విమల తెలిపారు. మొత్తం 75 మంది వికలాంగులకు 60 కృత్రిమ కాళ్ళను, 6 కృత్రిమ చేతులు, చిన్నారులకు 6 క్యాలిపర్స్ లను,2 వీల్ చైర్స్‌ను అందచేశారు. ఫిబ్రవరి 12న 200 మంది వికలాంగులకు కొలతలు తీసుకున్నామనీ, వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ కృత్రిమ అవయవాలను విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు మల్లాది విష్ణు, విజయవాడ మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి చేతుల మీదుగా అందజేశామని సుదీక్షన్ ఫౌండేషన్ చైర్మన్ చిగురుపాటి విమల తెలిపారు.



వివన్ పురంలో గ్యాస్ మంటలు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం వివన్‌పురం కాలనీలో ఆదివారం రాత్రి మెయిల్ గ్యాస్ లీక్ అయ్యి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో భయభ్రాంతులకు గురైన స్థానికులు ఒక్కసారిగా ఇళ్లల్లో నుంచి పరుగులు తీశారు. విద్యుత్ సరఫరాను విద్యుత్ శాఖ అధికారులు పూర్తిగా నిలిపేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజన్ మంటలను అదుపుచేశారు. అనధికారికంగా పర్మిషన్లు ఇవ్వటం వల్లనే గ్యాస్ లీకేజీలు జరుగుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు.



అవనిగడ్డలో కడవకొల్లుకు ఘన సన్మానం

అవనిగడ్డ : వైసిపి కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇన్చార్జిగా నియమితులైన మాజీ ఎఎంసి చైర్మన్ కడవకొల్లు నరసింహారావుకు స్థానిక ప్రజాప్రతినిధులు, మండల పరిషత్ సభ్యులు, పార్టీ నాయకులు, అభిమానులు ఆదివారం పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నరసింహారావును జోనల్ ఇన్చార్జిగా నియమించగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సమక్షంలో పార్టీ కార్యాలయం వద్ద ఎంపీపీ తుంగల సుమతీ దేవి, జెడ్పీటీసీ సభ్యులు చింతలపూడి లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీలు పులిగడ్డ పిచ్చేశ్వరరావు, దిడ్ల కిరణ్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, ఎంపిటిసిలు బడే రమాదేవి, అవనిగడ్డ స్వర్ణకుమారి మెరుగుపాళ్ల జెరుషారాణి, పి.గణేష్, వైసిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో నరసింహారావును దుశ్శాలువాలు, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నరసింహారావుకు శుభాకాంక్షలు తెలిపారు.


సత్కరిస్తున్న నాయకులు

ముస్లిం మైనార్టీల సంక్షేమాన్ని పట్టించుకోని జగన్ : కొల్లు

కలెక్టరేట్ (కృష్ణా) : ముస్లిం మైనార్టీలకు వైఎస్ జగన్ చేసిన ద్రోహంపై 'జగన్ కో హటావో మైనార్టీ కో బచావో' కార్యక్రమం మచిలీపట్నం నగరం 26 డివిజన్లో టిడిపి ముస్లిం మైనార్టీ సోదరుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసీపీ దుర్మార్గపు ప్రభుత్వం ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ నిధులు దారి మళ్లించి కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసిందన్నారు. దుల్హన్.దుకాణ్ ముఖాన్ పథకాలను బంద్ చేసిందన్నారు. ఏటేటా పేద ముస్లింలకు చంద్రన్న ఇచ్చే రంజాన్ తోఫాను రద్దు చేశారన్నారు. షాదీఖానాల నిర్వహణను గాలికి వదిలేయడంతో శిథిలావస్తకు చేరాయన్నారు. ముస్లిం వక్ఫ్ బోర్డు స్థలాలను వైసిపి నేతలు కబ్జా చేసినా చర్యలు లేవన్నారు. నంద్యాలలో అబ్దుల్ సలాం అనే ఒక ముస్లిం సోదరుడు చేయని నేరానికి పోలీసులు వేధించారన్నారు. కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుని సెల్ఫీ వీడియో విడుదల చేసినా జగన్ రెడ్డి సర్కారు నిందితులైన పోలీసులుకు కొమ్ము కాసిందన్నారు. అలాగే వైసిపి నేత వేధింపులతో చిత్తూరు జిల్లా పలమనేరులో టెన్త్ విద్యార్థిని మిస్బా ఆత్మహత్య చేసుకుందన్నారు.కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం ఎర్రబాడులో హజీరపై లైంగిక దాడి చేసి అంతమందించారన్నారు. సిఎం సొంతజిల్లా కడపలో వైసిపి నేతల వేధింపులతో వైసిపి అభిమాని అక్బర్ బాషా కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటారని విడుదల చేసిన సెల్ఫీ వీడియో కలకలం రేపినా చర్యలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇలియాస్ షాష, మురాల ప్రసాద్, ఫిరోజ్, షాహీం, రామత్, అలీ, ఆరిఫ్,భాజాని, అజీమ్, ఖదీర్,మూస, భాషా, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మలబార్ గోల్డ్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌లు పంపిణీ

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ: మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో నగరంలోని సిద్దార్థ ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సుమారు 33 లక్షల 34వేల రూపాయల స్కాలర్‌షిప్‌లను 375 మంది విద్యార్థినీ, విద్యార్థులకు అందచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా మలబార్ గోల్డ్ సంస్థ ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. అలాగే స్కాలర్‌షిప్‌లు పొందిన విద్యార్థులు చక్కగా చదువుకుని అభివృద్ధి పథంలో పయనించాలన్నారు. భవిష్యత్తులో కూడా మలబార్ సంస్థ మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో సిద్దార్థ మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.పద్మజ, ఎన్‌టిఆర్ జిల్లా డిఇవివో సి.ఎస్.ఎస్.ఎన్.రెడ్డి, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ విజయవాడ జోనల్ స్టోర్ హెడ్ షినోజ్, మలబార్ గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.





సిఐటియు ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: 50వ డివిజన్ రాఘవరెడ్డి రోడ్‌లో భగత్‌సింగ్ ఆటో వర్కర్స్, అల్యూమినియం రేకు మట్నా వర్కర్స్ యూనియన్స్ (సిఐటియు) ఆధ్వర్యంలో నీలాపు గోవింద్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నీలాపు ఆనంద్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం, మజ్జిగ పంపిణీని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ప్రతి ఏడాది క్రమం తప్పకుండా ప్రతి వేసవి కాలంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనికి సహకరించిన నీలాపు ఆనంద్, ఎ.రమేష్, వి.రాంబాబులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పశ్చిమ నగర అధ్యక్షులు జి.వెంకట్రావు, యూనియన్ కార్యదర్శి బి.దుర్గారావు, మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, వి.రాంబాబు ఏ.రమేష్, జి.నాగరాజు, పి.రాజు, ఎం.కొండారెడ్డి, వి.శ్రీను, బి.సూర్యనారాయణ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన : కేశినేని

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అరాచకపాలన సాగిస్తోందని విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు.



ఆదివారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో 51వ డివిజన్‌కు చెందిన పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా కేశినేని శ్రీనివాస్ మాట్లాడుతూ సిఎం జగన్‌కు ఒక గమ్యం, లక్ష్యం లేదని, వ్యక్తిగత అజెండాతోనే పాలిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, మంత్రులకు దోపిడీకి పాల్పడటమే పనని, వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో దోపిడీ చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్, టిడిపి నాయకులు ఎంఎస్ బేగ్, లింగమనేని శివరామ ప్రసాద్, సారిపల్లి రాధాకృష్ణ, రాజు సోలంకి, అమానుల్లా, పరిశపోగు రాజేష్, సుకాసి సరిత, షేక్ హబీబ్, సుకాసి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మానవ వికాసానికి గ్రంథాలయాలు దోహదం

ప్రజాశక్తి-విజయవాడ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక ఠాగూరు గ్రంథాలయంలో పలువురు ప్రముఖులను ఘనంగా సత్కరించారు. మానవ హక్కుల సంఘం అధ్యక్షులు బి.దాసు ఆధ్వర్యంలో ఎపిఐడిసి చైర్‌పర్సన్ పుణ్యశీల, ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ జమలపూర్ణమ్మ , హ్యూమన్ రైట్స్ సంఘ ప్రెసిడెంట్ శిరీష రాణిని వైస్ ప్రెసిడెంట్ సుజాత, ఏలూరు జిల్లా ప్రెసిడెంట్ మార్తమ్మ, సభ్యులను ఘనంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పుణ్యశీల మాట్లాడుతూ మానవ వికాసానికి గ్రంథాలయాలు ఎంతో తోడ్పడతాయన్నారు. పుస్తక పఠనం చిన్నతనం నుంచే అలవరుచుకోవాలన్నారు.



జర్నలిస్టుల సంక్షేమమే ఏపిఎంపిఏ ధ్యేయం

ప్రజాశక్తి-వన్‌టౌన్

రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ పని చేస్తుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ అన్నారు. వన్‌టౌన్‌లోని శ్రీ గౌతమ్ స్కూల్లో ఏపీఎంపీఏ నగర కమిటీ నియామకం, ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామ్‌యాదవ్ మాట్లాడుతూ దేశంలో పలు రాష్ట్రాల్లో 20 సంవత్సరాలు అనుభవం ఉన్న ప్రతి జర్నలిస్టులకు నెలకు రూ 10 వేలు పింఛను ఇస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు పింఛన్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. అలాగే జర్నలిస్టుల సంక్షేమ నిధికి రూ.50 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులు కూడా ప్రతి ఏడాది మార్చి నుండి మార్చి నెల వరకూ అమల్లోకి వచ్చేలా జిఒ జారీ చేయాలనికోరారు. అనంతరం సిటీ అధ్యక్షుడిగా తాళ్లూరు అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుర్రం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా వేల్పుల ప్రశాంత్, సురేష్ కుమార్, కోశాధికారిగా జిర్రా కోటేశ్వరరావు తదితరులు ఎన్నికయ్యారు. అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యేమినేని వెంకటరమణ నగర నూతన కమిటీ కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, రాష్ట్ర నాయకులు సోమేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి యేమినేమి వెంకట రమణ, నాయకులు నాగోతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మనస్థాపంతో వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్: ప్రగతి నగర్ శాంతి నగర్‌కు చెందిన చందా మహాలక్ష్మి (21)ని మంగళగిరి మండలం ఉప్పర వారి పాలెం కు చెందిన చందా వినోద్ కుమార్ కి ఇచ్చి మూడున్నర సంవత్సరాల క్రితం వివాహం అయినట్లు, వీరికి సంతానం ఒక బాబు ఐదు నెలల క్రితం ఒక పాప జన్మించినట్లు. అప్పుడు నుండి మహాలక్ష్మి తన తల్లి ఇంటి వద్ద ఉంటున్నట్లు, మహాలక్ష్మి భర్త ప్రతిరోజు తన పిల్లవాడిని అత్తగారి ఇంటి నుండి కుప్పర వారి పాలెం ప్రతిరోజు తీసుకు వెళుతున్నట్లు, దీనికి భార్య భర్తల మధ్య గొడవ జరిగినట్లు, పిల్లవాడికి నెమ్ము ఉండి ఆరోగ్యము బాగోలేనందున పిల్లవాడిని తీసుకు వెళ్ళవద్దు అని మహాలక్ష్మి, భార్య భర్తలు గొడవ పడినట్లు దీనికి మనస్థాపానికి గురవైన మహాలక్ష్మి తన తల్లి ఇంటి వద్ద ఈ నెల 10న ఫ్యాన్ ఉక్కుకు ఉరి వేసుకొని చనిపోయినట్లు నున్న పోలీసులు తెలిపారు. నార్త్ ఎమ్మార్వో శవ పంచనామా నిర్వహించారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు

ఏఎన్‌ఎంలు, స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీ వర్కర్లు, పాఠశాల, కళాశాలల ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావటానికి అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తిచేశాం. ఒక్కరిని కూడా విడిచిపెట్టకుండా టార్గెట్ గ్రూప్ అందరిని నూరుశాతం కవర్ చేయాలని ఆదేశించాం.

ప్ర: ఆల్బెండజోల్ మాత్రలతో నులిపురుగుల నిర్మూలన జరుగుతుందా?

జ : కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత కలుగుతుంది. దీని నివారణకు ఈ కార్యక్రమం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తోంది. అన్ని అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో ఉచితంగా ఇవ్వబడే ఆల్బెండజోల్ మాత్ర ద్వారా నులి పురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించొచ్చు. ఈ మాత్ర భోజనం చేశాక చప్పరించి నమిలి మింగాలి. ఖాళీ కడుపుతో తీసుకోకూడదు. ఈ విషయాలన్నింటిపై అవగాహన కలిగి ఉండాలి.

ప్ర: ప్రభుత్వ లక్ష్యం ఏమిటి?

జ : ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం అనేది రాష్ట్రప్రభుత్వ నినాదం. పిల్లలు, కిశోర బాలల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారు. శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారు.

ప్ర : మందులు సురక్షితమైనవేనా?

జ : 1 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలు, కిశోర బాలలకు అల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్ర అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలలో ఉచితంగా ఇవ్వబడతాయి. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం రోజుల్లో డీవార్మింగ్ చేయబడని పిల్లలు కిశోర బాలలకు మాస్-అప్ రోజుల్లో మాత్రను వేయాలి. నమోదు అవ్వని, పాఠశాలకు వెళ్ళని పిల్లలు, కిశోర బాలలకు అంగన్వాడీ కేంద్రాల్లో మాత్రలు ఇవ్వబడతాయి. అల్బెండజోల్ పిల్లలకు, పెద్దలకు సురక్షితమైన మాత్ర. ఈ మాత్రలు పిల్లలకు అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో అందజేస్తారు.

ప్ర: మందులు తీసుకునేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

జ : మాత్ర గొంతులో ఇరుక్కోకుండా ఉండేందుకు దానిని బాగా చప్పరించి, శుభ్రమైన త్రాగునీటితో కలిపి మింగాలి. నులిపురుగుల సంక్రమణ ఏక్కువగా ఉన్న పిల్లలు, కిశోర బాలలకు మాత్ర వేసుకున్న తరువాత వికారం, కొద్దిగా కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, నీరసం లాంటివి కలిగే అవకాశం ఉంది. ఇవి కొద్దిసేపే ఉండి తగ్గిపోతాయి. కంగారు పడాల్సిన అవసరం ఏమాత్రం లేదు.

ప్ర : ఏమైనా ఇబ్బంది తలెత్తితే ఎవరిని సంప్రదించాలి?

జ: అత్యవసర వైద్య సహాయానికి 104కు ఫోన్ చేయండి. మరింత సమాచారానికి ఏఎన్ఎం, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలను సంప్రదిస్తే వైద్య, ఆరోగ్యశాఖ అధికారుల దృష్టికి తీసుకువస్తారు. వారు దానికి నివారోపాయాలను తెలియజేస్తారు. కోవిడ్ - 19 భద్రతా మార్గదర్శకాల అనుగుణంగానే జిల్లా వ్యాప్తంగా నులిపురుగుల నివారణా దినోత్సవాన్ని నిర్వహించాలని వైద్య, ఆరోగ్య సిబ్బందిని ఆదేశించాం.

ప్ర: ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

జ : ప్రతి ఒక్కరూ తమ గోళ్లను చిన్నవిగా, శుభ్రంగా ఉంచుకోవాలి. ఎప్పుడూ శుభ్రమైన నీటినే తాగాలి. ఆహారాన్ని ఎప్పుడూ మూతవేసి ఉంచాలి. ఈగలు, దోమలు వాలకుండా చూసుకోవాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. బయట తిరిగేటప్పుడు బూట్లు, చెప్పులు ధరించాలి. కూరగాయలు, పండ్లను శుభ్రమైన నీటితోనే కడగాలి. ఏమి తిన్నా చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. మరుగుదొడ్డి వాడిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రంగా ఉంచుకోవాలి. బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జనలు చేయొద్దు. ఎప్పుడూ మరుగుదొడ్డినే ఉపయోగించటమే శ్రేయస్కరం.

రాష్ట్ర రాజకీయాల్లో త్వరలో పెను మార్పులు

జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు చేగొండి సూర్య ప్రకాష్

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఈనెల 14వ తేదీన మచిలీపట్నంలో జరిగే తమ పార్టీ పదో ఆవిర్భావ సభతో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు చోటు చేసుకోబోతున్నాయని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, అవనిగడ్డ నియోజకవర్గ సమన్వయకర్త చేగొండి సూర్య ప్రకాష్ వెల్లడించారు. అవనిగడ్డలో మూడు మండలాల పార్టీ కార్యకర్తల సమావేశం గుర్రపు చెరువు వద్ద ఆదివారం నిర్వహించారు. సూర్య ప్రకాష్ మాట్లాడుతూ పవన్


మాట్లాడుతున్న సూర్యప్రకాష్

కళ్యాణ్ జనసేన పార్టీని ఒక ఆశయం లక్ష్యంతో స్థాపించారన్నారు. ఇది భూస్వాములు, ధనవంతులకు ఉపయోగపడే విధంగా కాకుండా బడుగు, బలహీన వర్గాలు ప్రయోజనాలు నెరవేర్చే దానికోసం ఏర్పాటు చేశారన్నారు. ఈ సభను ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టే విధంగా నిర్వహిస్తున్నామని, అందరూ దీనికి సహకరించాలని కోరారు. నీతి, నిజాయితీలతో పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే వారికి ప్రాధాన్యత ఎప్పుడూ ఉంటుందన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను ఏజెండాగా తీసుకొని పోరాడుతున్న నాయకులు, కార్యకర్తలను పవన్ కళ్యాణ్ గుర్తిస్తారన్నారు. తద్వారానే నాయకత్వ స్థానం లభిస్తుందన్నారు. అలాంటి యువకులు, నాయకులను పవన్ కళ్యాణ్ కోరుకుంటున్నారన్నారు. వారి ద్వారానే పార్టీని బలోపేతం చేసేందుకు సిద్ధపడుతున్నారన్నారు. అందులో భాగంగానే మంగళవారం జరిగే బహిరంగ సభకు అవనిగడ్డ నియోజకవర్గం నుండి 50 వేలకు తగ్గకుండా ప్రజలను తరలించాలన్నారు. ఈ సభకు వచ్చేవారు క్రమశిక్షణతో మెలగాలన్నారు. ఎలాంటి పొరపాట్లు చేసినా అది మన నాయకుడికి చెడ్డ పేరు తెచ్చేదిగా ఉంటుందన్నారు. నీతి నిజాయితీతో కూడిన పాలన అందించగలరని నమ్మకం విశ్వాసం కలిగించడంతోపాటు ఆ అర్హత కలిగిన వాడు ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో పవన్‌కళ్యాణ్ ఒక్కరేనన్నారు. మహిళల భద్రత, రాష్ట్ర అభివృద్ధి, అవినీతి లేని పాలన పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యమవుతుందని వివరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో ఈ సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని కోరారు. మనలో ఎన్ని లోపాలు, విభేదాలు ఉన్నప్పటికీ పక్కనపెట్టి అందరు ఐక్యమత్యంతో పవన్ కళ్యాణ్ కోసం కృషి చేయాలన్నారు. ప్రజలను తరలించేటప్పుడు మరింత శ్రద్ధ వహించాలని నాయకులకు సూర్య ప్రకాష్ సూచించారు. మరో సమన్వయకర్త, జనసేన రాష్ట్ర నాయకురాలు, కాకినాడ మాజీ మేయర్ సరోజిని మాట్లాడుతూ 2024లో పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే ప్రతి జనసేన కార్యకర్త లక్ష్యం కావాలన్నారు. రాష్ట్రంలోనే మొట్టమొదట విజయం సాధించి పవన్ కళ్యాణ్‌కి బహుమతిగా ఇవ్వాల్సింది అవనిగడ్డ నియోజకవర్గమేనన్నారు. మరో రెండు నెలల్లో అవనిగడ్డ నియోజకవర్గం ఇన్చార్జిని నియమిస్తారన్నారు. అవనిగడ్డకు చెందిన భోగాది రాజ్యం, చాలా లక్ష్మి కుమారి, కిరణ్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం చలో మచిలీపట్నం పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా అధికార ప్రతినిధి నియోజకవర్గ, మరో సమన్వయకర్త రాయపూడి వేణుగోపాలరావు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి గాజుల శంకర్రావు, పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్‌నాథ్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, మోపిదేవి మండల పార్టీల అధ్యక్షులు గుడివాడ శేషబాబు, చింతా వెంకటేశ్వరరావు, మద్రే గంగయ్య, బూషదపు రత్న గోపాల్, పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు, మోదుమూడి, పిట్టలంక గ్రామ సర్పంచులు బచ్చు బేబీ, కనగాల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను తదితరులు పాల్గొన్నారు

తెలుగు సావిడిలో ముందస్తు ఉగాది వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డలోని తంగిరాల వీర రాఘవయ్య అగ్రహారంలో తెలుగు సావిడిలో ఆదివారం ముందస్తు ఉగాది కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జల్లూరి రమాకుమారి మాట్లాడుతూ తెలుగు సాహిత్య పరంపరం ముందు తరాల వారికి అందించాలని మన సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు.


మాట్లాడుతున్న శ్యామలానంద ప్రసాద్

అష్టావధాని పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ పంచాంగాన్ని గూర్చి వివరించారు. కామ, క్రోధ లోభములు ప్రమాదకరమన్నారు. ఈ మూడింటిని ప్రతిఒక్కరూ వదులుకోవాలన్నారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో తుర్లపాటి రామ్మోహనరావు గతేడాదిలో జరిగిన అనేక సంఘటనలను క్రోడీకరిస్తూ 'అంతా భయం' అనే కవితను వినిపించారు. కవి సమ్మేళనంలో సింహాద్రి పద్మ, దివి ఝాన్సీ, గుడిసె విష్ణు ప్రసాద్, జల్లూరి రమాకుమారి, సుహిత భారతి కవితలు, పద్యాలను ఆలరించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కొండవీటి ఈశ్వరరావు, మునగాల బాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరాలు నిర్వహిస్తే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి-చల్లపల్లి

పేకాట, కోడి పందాలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తప్పబోవని చల్లపల్లి ఎస్ఐ సీహెచ్ చినబాబు హెచ్చరించారు. చల్లపల్లి మండలం వక్కలగడ్డలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు చల్లపల్లి పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ చినబాబు తమ సిబ్బందితో శిబిరంపై ఆదివారందాడి చేశారు. ఆ దాడిలో ఆరుగురు జూదరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.25,800 స్వాధీనం చేసుకున్నారు.

ఆటో తిరగబడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

ఆటో తిరగబడటంతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన కూరాడ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండవల్లి మండలం పుట్లచెరువుకు చెందిన రోగంకి నాగమణి బంధువుల ఫంక్షన్ నిమిత్తం వేమవరం కొండాలమ్మ అమ్మవారి గుడి వద్దకు ఆదివారం వెళ్లారు. ఫంక్షన్ ముగించుకుని మధ్యాహ్నం సమయంలో తిరుగు ప్రయాణంలో ముదినేపల్లి వెళ్లే రహదారిలో కూరాడ గ్రామం వద్ద ఆటో తిరగబడటంతో అందులో ప్రయాణిస్తున్న పామిడి మహేశ్వరరావు ముఖానికి బలమైన గాయాలయ్యాయి. గుడ్లవల్లేరు ఎస్ఐ వి ఏసేబు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

8 మంది జూదరుల అరెస్ట్

ప్రజాశక్తి-పెదపారుపూడి

మండల పరిధిలోని యలమర్రు గ్రామంలో కోడి పందేల శిబిరంలో ఆదివారం పోలీసులు మెరుపు దాడిచేశారు. పెదపారుపూడి ఎస్ఐ పి.నాగ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఈ దాడి జరిగింది. ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. ఒక కోడిని, రూ.9060 నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'మట్టి బండి' గ్రంథావిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు


గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్

తెలుగు భాషోద్యమ నాయకుడిగా, రచయితగా, పరిశోధకుడిగా, కవిగా, బాల సాహిత్యకారుడిగా, వ్యాకరణ భాష్యకారుడిగా ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ బహుముఖ ప్రజ్ఞాశాలి అని రాష్ట్ర మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బృందావన్‌గార్డెన్స్, వెంకటేశ్వరస్వామి దేవస్థానప్రాంగణంలో ఎన్‌జిరంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ రాసిన 'మట్టి బండి' గ్రంథావిష్కరణ సభ సాహిత్య ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. వికాస్ విద్యాసంస్థల అధినేత పివి శంకరరావు అధ్యక్షతన జరిగిన సభలో మండలి బుద్ధప్రసాద్ పుస్తకావిష్కరణ చేశారు. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించదగ్గ రైతాంగ నాయకుడు ఆచార్య రంగ అనుయాయుడిగా డాక్టర్ జక్కంపూడి సీతారామారావు సహకారంతో డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ తనలోని భావుకత్వాన్ని, ఆవేదనను, మట్టిబండి పుస్తకం ద్వారా చాటిచెప్పాడని కొనియాడారు. సాహితీ భీష్మాచార్యుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ భూమిపుత్రుల కష్టాల కడగళ్లను, వారి దుర్భర జీవితాన్ని మట్టిబండి దీర్ఘ కవిత ద్వారా ఆదినారాయణ కళ్ళకు కట్టినట్టు వర్ణించాడన్నారు. ఈ సందర్భంగా జక్కంపూడి సీతారామారావు ఆచార్య ఎన్జీరంగా ఫౌండేషన్ తరపున 'భాషావిభూషణ' బిరుదుతోపాటు సువర్ణ హస్తభూషణం, నూతనవస్త్రాలు ఆహుతుల సమక్షంలో అందజేశారు. డాక్టర్ పెళ్లూరు సునీల్ గ్రంథ సమీక్ష చేశారు. డాక్టర్ వెనిశెట్టి సింగారావు సభా కార్యక్రమాన్ని నిర్వహించగా కార్యక్రమంలో విజిఎస్ పబ్లికేషన్స్ సీరం రామారావు, రవిపబ్లికేషన్స్ మక్కెన ఆంజనేయరావు తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన సెక్యూరిటీ గార్డులను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఎయిమ్స్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్న 84 మందిని అక్రమంగా తొలగించడం జరిగిందని వారిని వెంటనే పనిలోకి తీసుకోవాలని సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ అన్నారు. ఆదివారం సిఐటియు కార్యాలయంలో ఎయిమ్స్ సెక్యూరిటీ అసోసియేషన్ విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జి కోటేశ్వరావు అధ్యక్ష వహించారు. నేతాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానం వల్లే ఎయిమ్స్‌లో సెక్యూరిటీ గార్డ్స్‌ను తొలగించడం జరిగిందని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇటీవల మిలిటరీలోకి అగ్ని వీరుల పథకాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు. ఈ పథకం వలన మూడు సంవత్సరాలు మిలటరీలో పనిచేసిన వారిని తొలగిస్తారని తెలిపారు. ఆ తర్వాత వారిని ఎక్స్ సర్వీస్ మెన్‌గా ఇలాంటి ఉద్యోగాల్లో పెడతారని అన్నారు. ఆ నిర్ణయం ప్రకారమే ఎయిమ్స్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా ఎక్స్ సర్వీస్ మెన్ తీసుకుంటున్నారని అన్నారు. అయితే ఉన్నవారిని తొలగించడం అన్యాయమని అన్నారు. వారికి ఉపాధి చూపించాల్సింది పోయి తొలగించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. అక్రమంగా తొలగించిన కేంద్ర ప్రభుత్వం విధానంపై ప్రజల్లో ప్రచారం చేయాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని శాఖల్లోనూ పర్మినెంట్ ఉద్యోగాలు లేకుండా చేసేందుకు పూనుకుంటున్నాయని విమర్శి ంచారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కూడా రద్దు చేస్తున్నారని అన్నారు. వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చారన్నారు.

సంతృప్తిగానే ఉపాధి పనులు : ఎంపిడిఒ

ప్రజాశక్తి-గన్నవరం(ఉంగుటూరు)

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ


మాట్లాడుతున్న ఎంపిడిఒ

పథకంలో భాగంగా 21- 22 ఆర్థిక సంవత్సరంలో ఆత్కూరు గ్రామంలో సామాజిక తనిఖీల్లో భాగంగా 26 పనులకు రూ.41, 27 ,440 ఉపాధి హామీ కూలీలకు అయిన ఖర్చు పై ఆదివారం గ్రామసభ నిర్వహించారు. ఎండిఓ శేషగిరిరావు మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ కూలీలు ఎక్కువగా పని చేస్తే గ్రామానికి సామాగ్రి అంటే సచివాలయ నిర్మాణం లాంటి పనులు చేసుకోవచ్చునన్నారు. ఆత్కూర్ గ్రామంలో జరిగిన సామాజిక తనిఖీల్లో పనులను సక్రమంగా జరిగాయని, కూలీల ఖర్చుపట్ల తనిఖీ బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ గ్రామ సభకు డి ఆర్ పి రంజిత్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, గ్రామ సెక్రటరీ సాయిబాబా, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో వైసిపి ప్రలోభాలు : టిడిపి

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ పట్టణంలో నేతాజీ నగర్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. బూత్ కన్వీనర్ సయ్యద్ రసూల్, వార్డు ప్రెసిడెంట్ సయ్యద్ ఇబ్రహీంలు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఎందుకు ఓటు హక్కు నమోదు చేసుకోలేదన్నారు. శాసనమండలి ఎన్నికల్లో గెలిచేందుకు అధికార వైకాపా అడ్డదారులు తొక్కుతోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ టిడిపి పార్టీ నాయకులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.


కరపత్రాలను ప్రదర్శిస్తున్న టిడిపి నాయకులు



విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యార్థులు మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకుని ఉన్నత స్థానానికి వెళ్లాలని, ఎవరు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా, పది మందికి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. కాపు అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (కోపా) ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమం ఆదివారం నగరంలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈసందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.15 లక్షల విలువైన స్కాలర్‌షిఫ్‌లను కలెక్టర్ డిల్లీరావు, ప్రత్యేక అతిథిగా పాల్గొన్న శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమి మేనేజింగ్ డైరెక్టర్ తోట శరత్ చంద్ర అందచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రతి ఏటా కాపు అసోసియేషన్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. అదే విధంగా స్కాలర్‌షిప్‌లను పొందిన ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలకు వెళ్లి, వారు కూడా మరిన్ని సమాజిక సేవా కార్యక్రమాలు చేయడాలని, పది మందికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న తొటి శరత్ చంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాసి ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగ అవకాశం పొందితే మరింత సామాజిక సేవా కార్యక్రమాలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కోపా అధ్యక్షులు కొప్పరాతి వెంకట రమణరావు, కార్యదర్శి రామాయణం నాగసత్యం మాట్లాడుతూ దాతలు, వ్యవస్థాపకుల ఆశయాలకు అనుగుణంగా కోపా సేవలను మరింత విస్తృతం చేయనున్నామని తెలిపారు.

దుర్గమ్మ సన్నిధిలో ప్రముఖులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాద్‌రావు దంపతులు, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ ఎం.సీతారామమూర్తి దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం అందజేశారు. ఆదివారం కావడటంతో దుర్గగుడికి యాత్రికులు పోటెత్తారు. దీంతో రద్దీ కనిపించింది. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ తగు ఏర్పాట్లు చేశారు.

ఏర్పాట్లు పరిశీలన

యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నడుచుకోవాలని దుర్గగుడి పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు తెలిపారు. యాత్రికులకు సౌకర్యాల విషయమై పాలకమండలి సభ్యులు బుద్దా రాంబాబు, బచ్చు మాధవీ కష్ణలతో కలిసి ఏర్పాట్లను ఆయన ఆదివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా టోల్ గేటు (ఘాట్ రోడ్), కేశఖండన శాల, దుర్గా ఘాట్, ఆలయ బస్సులు తదితర అంశాలను పరిశీలించారు. యాత్రికుల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని వారికి సూచించారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న చైర్మన్ రాంబాబు

సాగర్ ఇఎన్‌టి ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ: అత్యాధునిక వైద్య సదుపాయాలతో సూర్యారావుపేట కోవెలమూడి వీధిలో సాగర్ ఇఎన్‌టి హాస్పటల్‌ను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ పూనం మాలకొండయ్య ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వైద్య రంగంలో అత్యాధునికంగా వస్తున్న సదుపాయాలను అన్నింటిని సాగర్ హాస్పటల్‌లో ఏర్పాటు చేశారన్నారు. చెవి, ముక్కు, గొంతు సమస్యలతో పాటు తల మెడ సమస్యలకు సంబంధించి వైద్యం అందించడంలో సాగర్ నిష్ణాతులని తెలిపారు. అమెరికాలో వైద్య విద్యను అభ్యసించి నగరంలో సేవలు అందించేందుకు ఇక్కడ హాస్పటల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ విజయవాడ నగరం వైద్య రంగానికి ఎంతో పేరు ఉందని, ఇఎన్‌టిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందించేందుకు నగరంలో ఆసుపత్రి ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. ప్రముఖ ఇఎన్‌టి వైద్య నిపుణులు డాక్టర్ ఆర్. విద్యాసాగర్ మాట్లాడుతూ చెవి, ముక్కు, గొంతు సమస్యలకు సంబంధించి వైద్య సేవలను అందించనున్నట్లు



తెలిపారు. ఇఎన్‌టి విభాగానికి సంబందించి పూర్తిస్థాయి వైద్య పరికరాలతో ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తనతో పాటు నిష్ణాతులైన వైద్య సిబ్బంది, కూడా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఎన్‌టి ప్రొఫెసర్ డాక్టర్ కె.రామలింగం, పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పూర్వపు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఎస్.ఎన్.మూర్తి, శింగరి ఇఎన్‌టి ఆసుపత్రి అధినేత డాక్టర్ శింగరి ప్రభాకర్ పాల్గొన్నారు.

కార్టూన్ల పోటీ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-విజయవాడ: ఘంటా ఇందిర స్మారకంగా మల్లెతీగ నిర్వహించిన కార్టూన్ల పోటీ ఫలితాలను ఆదివారం కృష్ణానదీ తీరాన విడుదల చేశారు. రూ. 10 వేల అత్యుత్తమ బహుమతిని విజయవాడకు చెందిన బొమ్మన్, రూ.5 వేల ఉత్తమ బహుమతిని హైదరాబాద్‌కు చెందిన మాధవ్ గెలుచుకున్నారు. రూ.500 ప్రత్యేక బహుమతుల్ని వల్లూరి కృష్ణ (హైదరాబాద్), పి.చిదంబరం (విజయవాడ), జెన్నా (విశాఖపట్నం), ప్రసిద్ధ (హైదరాబాద్), భూపతి (కరీంనగర్), గోపాలకష్ణ (పెనుగొండ), డి.శంకర్ (కోరుట్ల), ఆదినారాయణ (విజయవాడ), నాగిశెట్టి (విజయవాడ), ఎన్.శేషయ్య (తిరుపతి), పైడి శ్రీనివాస్ (వరంగల్), వినోద్



(సఖినేటిపల్లి), అరుణ్ (హైదరాబాద్), మురళీధర్ (విజయవాడ) గెలుచుకున్నారు. ఈ సందర్భంగా బహుమతి ప్రదాత ఘంటా విజయకుమార్ మాట్లాడుతూ గుండెగాయమై రక్తమోడుతున్న పర్యావరణాన్ని, వివిధ రంగాల్ని ప్రభావితం చేస్తున్న రాజకీయ రంగాన్ని, తన అభివృద్ధి కోసం వినియోగించుకోవాల్సిన సోషల్ మీడియాని మనిషి మరో కోణంలో ఉపయోగించుకుంటూ తన జీవితాన్ని, మనుగడని, భవిష్యత్తుని, చివరికి దేహాన్ని కూడా ఛిద్రం చేసుకుంటున్న విపరీత పోకడల్ని, మసిబారుతున్న మానవీయ విలువల్ని, మానవత్వాన్ని తమ కార్టూన్లలో కార్టూనిస్టులు ప్రతిఫలింపజేశారన్నారు. మల్లెతీగ వ్యవస్థాపక అధ్యక్షులు కలిమిశ్రీ మాట్లాడుతూ ఒక సినిమా, ఒక నవల, ఒక కథ, ఒక కవితలో చెప్పే గొప్ప సందేశాన్ని చిన్న కార్టూన్లో అందించగల నేర్పరులు, మానసికశాస్త్ర నిపుణులు, సమాజ పథ నిర్దేశకులు కార్టూనిస్టులు అని అన్నారు. వై.జె టీవీ ఎండీ గంగాధర్ మాట్లాడుతూ కార్టూన్ల పోటీలు పెట్టి కార్టూనిస్టుల్ని ప్రోత్సహించడం, ఒక్క కార్టూన్‌కు పది వేల రూపాయలు బహుమతిగా ఇవ్వడం తెలుగు పత్రికా రంగంలో ఇదే ప్రథమమన్నారు. కార్యక్రమంలో మల్లెతీగ అసోసియేట్ ఎడిటర్ కె.సంపత్, మల్లెతీగ బాధ్యులు చొప్పా రాఘవేంద్రశేఖర్, కుర్రా సురేష్బాబు, ఎ.జి.ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు స్పందన

ప్రజాశక్తి-విజయవాడ: జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యస్.ఢిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల ఉన్నతాధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. నగరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సబ్ కలెక్టర్ అదితి సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఫుడ్ ప్రాసెసింగ్‌తో ఫ్లిప్‌కార్డు ఒప్పందం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీతో ఫ్లిప్‌కార్డు అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఫ్లిప్‌కార్డు వైస్ ప్రెసిడెంట్ స్మృతి రవిచంద్రన్ ఒక ప్రకటనలో తెలిపారు. దీని ద్వారా ఫ్లిప్‌కార్డు రైతులకు వర్చువల్‌గా వివిధ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనుందన్నారు. రైతులు వ్యవసాయ రంగానికి సంబంధించి ఎటువంటి పంట వేయాలి, ఏవిధంగా మంచి దిగుబడి సాధించాలనే వంటి వివిధ అంశాలను శిక్షణ ద్వారా అందించనున్నట్లు తెలిపారు. గతంలో కూడా వివిధ కార్యక్రమాలను నిర్వహించామని ఈఒప్పందం ద్వారా రైతులకు నేరుగా శిక్షణ అందించేందుకు ఉపయోపగడతాయని రానున్న కాలంలో మరిన్ని కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహించనున్నట్లు తెలిపారు

బంధన్ మ్యూచువల్ ఫండ్‌తో ప్రయోజనాలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఐడీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్ ఇప్పుడు బంధన్ మ్యూచువల్ ఫండ్‌గా గుర్తింపు పొందిందని ఏఎంసీ సీఈవో విశాల్ కపూర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫండ్ హౌస్ ప్రతి పథకానికి ఐడీఎఫ్‌సీ పదానికి బదులుగా బంధన్ పతకం కనిపిస్తుందన్నారు. అలాగే అన్ని పథకాలకు కూడా వినూత్నంగా తీసుకురావడానికి తమ సంస్థ కృషి చేస్తుందన్నారు.

పురోగతిలో అభివృద్ధి పనులు



పశ్చిమ సిటీ ఇఇ నారాయణమూర్తి

ప్రజాశక్తి-విజయవాడ: పశ్చిమ నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు వివిధ దశలో ఉన్నాయని సర్కిల్-1 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె నారాయణమూర్తి చెప్పారు. నిధుల ఆధారంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. 14, 15వ ఆర్థిక సంఘాల నిధులకు సంబంధించిన వర్క్స్ దగ్గర నుంచి నాడు-నేడు, గడపగడపకు మన ప్రభుత్వం, కొత్తగా అర్బన్‌హెల్త్ క్లీనిక్ సెంటర్ల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పశ్చిమలో జరుగుతున్న అభివృద్ధి పనులు, వాటి తీరు తెన్నులపై ఆయన ప్రజాశక్తికి పలు విషయాలు చెప్పారు.



ప్రశ్న: కె.టి రోడ్డు పనులు ఎప్పటి లోపు పూర్తవుతాయి?

జ: వన్‌టౌన్‌లో ప్రధాన రహదారి మార్గంగా ఉన్న కె.టి రోడ్డును సిసి రోడ్డుగా మార్చి శాశ్విత పరిష్కార దిశగా ఈ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మొదట్లో కొంత వేగంగా లేకపోయినా ప్రస్తుతం రోడ్డు వర్క్స్ వేగంగానే జరుగుతున్నాయి. రూ.3.50 కోట్ల అంచనా విలువ కల్గిన 14వ ఆర్థిక సంఘం నిధులతో ఈ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయి. సుమారు రెండు కిలోమీటర్ల పొడవు, 14 మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణం జరుగుతుంది.

ప్రశ్న: వన్‌టౌన్‌లో జరుగుతున్న వర్క్స్ గురించి వివరించండి?

జ: భవానీపురం బ్రహ్మయ్యకాలనీలో సిసి రోడ్డు రూ.58 లక్షలతో, అలాగే టీచర్స్ కాలనీలో సిసి రోడ్డు, కల్వర్ట్ నిర్మాణం రూ.6.80 లక్షలతో, ఎస్ఐ ఆఫీసు వద్ద రూ.14.39 లక్షలు ఇవన్నీ జనరల్ నిధులతో జరుగుతున్నాయి. అలాగే 44వ డివిజన్ విద్యాధరపురం విండోర్ స్టేడియం కాంపౌండ్ వాల్ రూ. కోటి, కబేళా కాంపౌండ్ వాల్ రూ.14 లక్షలు జనరల్ పండ్‌తో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వీటితో పాటు సర్కిల్-1 కార్యాలయం ప్రాంగణంలోని ఆస్పత్రి ఫ్లోరింగ్, సిసి ర్యాంప్, గేటు తదితర పనులు రూ. 19 లక్షలతో జనరల్ నిధులతో, 53వ డివిజన్‌లో రూ.4.97 లక్షలతో కల్వర్ట్ మరమ్మతులు జరుగుతున్నాయి.

ప్రశ్న: గడపగడపకు మన ప్రభుత్వం (జిజిఎంపి) వర్క్స్ పరిస్థితి ఏమిటి?

జ: జిజిఎంపి కింద పశ్చిమ నియోజకవర్గంలో ఆయా సచివాలయాల పరిధిలో 116 వర్క్స్ మంజూరు కాగా, వీటికి రూ. 10.6 కోట్లు నిధులు వెచ్చించడం జరుగుతుంది. రూ.20 లక్షల అంచనా విలువ కల్గిన ఆరు వర్క్స్ పూర్తి అయ్యాయి. 48 వర్క్స్ టెండర్ దశ, మరో 60 వర్క్స్ ప్రొగ్రెస్‌లో ఉన్నాయి.

ప్రశ్న: 15వ ఆర్థిక సంఘం నిధులతో జరుగుతున్న పనులేమిటి?

జ: పశ్చిమలో 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ. మూడు కోట్ల అంచనా విలువతో వాటర్ సప్లై పైప్‌లైన్, తదితర ఆరు వర్క్స్ జరుగుతున్నాయి.

ప్రశ్న: నాడు-నేడు కింద చేపట్టిన వర్క్స్ గురించి వివరించండి?

జ: రూ.15.16 కోట్లతో 32 మునిసిపల్ స్కూల్స్‌లో నాడు-నేడు పనులు చేపట్టి దాదాపుగా పూర్తి అయ్యే దశకు చేరుకున్నాయి. జరిగిన వివిధ వర్క్స్‌కు రూ.2.98 కోట్ల నిధులు రిలీజ్ కాగా, మరో రూ. 47 లక్షల విలువ కల్గిన బ్యాలెన్స్ వర్క్స్ చేపట్టాల్సి ఉంది.

ప్రశ్న: వైఎస్ఆర్ అర్బన్‌హెల్త్ క్లీనిక్‌ల నిర్మాణం ఎన్ని జరిగాయి?

జ: పశ్చిమ సిటీలో అర్బన్‌హెల్త్ క్లీనిక్‌లు నాలుగు చేపట్టి పూర్తి చేశాం. 2,800 ఎస్‌ఎఫ్‌టి వైశాల్యం కల్గిన బిల్డింగ్ ఒక్కొక్కటి రూ. 80 లక్షల చొప్పున వ్యయంతో నిర్మించడం జరిగింది. పశ్చిమ సిటీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను సాధ్యమైన మేరకు నిధుల లభ్యత ఆధారంగా పూర్తి చేయడం జరుగుతుంది.